## ధరణితో భూమి సమస్యలన్నీ తీరిపోయినయ్..



మహబూబాబాద్ రూరల్ : సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణితో భూ సమస్యలన్నీ తీరిపోయినయ్. కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాల కోసం రెవెన్యూ ఆఫీస్ చుట్టూ తిరిగినం. అయినా రైతులను అనేక కష్టాలపాలు చేసింన్రు. కేసీఆర్ దయవల్లే భూముల రిజిస్ట్రేషన్లు నిమిషాల్లోనే అయితనవి. భూములకు పట్టాలు కావడంతో రైతు బంధు అంది ఎంతో సాయం అవుతునవి. కాంగ్రెస్ పార్టీ ధరణి తీసేస్తామని అంటున్నరు. రైతులు వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయం. కేసీఆర్ వల్ల భూములకు త్వరగా హక్కులు పత్రాలు అయినవి. ఇంత చక్కని అవకాశాలు కల్పించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకోవద్దా? ధరణి ఉండాలంటే మళ్లీ అందరు ఐక్యంగా కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను సీఎం చేయాలె..

*–బాదావత్ రాజు, రైతు, మొట్లతండా*

## మార్పు అంటే 3గంటల కరెంటా...?



ఇనుగుర్తి: మార్పు అంటే 3గంటల కరెంటా? కాంగ్రెస్‌కు ఓటేస్తే ఎవుసానికి 3 గంటల కరెంటు సాలు అంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటాంన్రు. ఇలా అయితే ఇక ఎవుసం చేసినట్లే.. సీఎం కేసీఆర్ ఎవుసానికి 24గంటల కరెంటు ఇచ్చి, రైతు బంధు, రైతుబీమా వంటి పథకాలు అమలు చేస్తూ రైతుల పాలిట దేవుడైండు. మార్పు అంటే ఇది. కాంగ్రెస్ వాళ్లు వస్తే మళ్లీ బావులకాడ పడుకునే రోజులొస్తయి. వాళ్లు ఇచ్చే 3గంటల కరెంటుతో ఒక్క మడి కూడా పారది. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ పాలనలోనే మేము సంతోషంగా ఉన్నాం. మా ఓటు కారు గుర్తుకే. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు.. రాష్ట్రంలో ఇంకా అభివృద్ధి జరుగుతుంది.

*–సపావట్ శంకర్‌నాయక్, రైతు, కాసిరాంతండా*



# కేసీఆర్‌తోనే రైతుల అభివృద్ధి

**కేసముద్రం ఏఎంసీ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్**

కేసముద్రం, నవంబర్ 26: సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే రైతులు అభివృద్ధి చెందుతారని, వ్యవసాయం పండుగలా సాగుతుందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. హరీశ్‌నాయక్ ఓటర్ల కాళ్లు మొక్కుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పెట్టుబడి సాయం, రైతు బీమా ఇవ్వాలనే ఆలోచన రాలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా పంటల పెట్టుబడికి ఎకరానికి రూ.10వేలు అందించరని, మృతి చెందిన రైతుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్, సాగునీరు ఇవ్వడంతో రైతులు సంతోషంగా రెండు లేదా 3 పంటలు పండిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి కలుగుతుందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ కరెంట్ కష్టాలు వస్తాయని, రైతులు అరిగోస పడకతప్పదన్నారు. కార్యక్రమంలో ముత్యాల శివకుమార్, గుణిగంటి అశోక్, రాపోలు శ్రీనివాస్, ధరావత్ భీమానాయక్, రమేశ్, నర్సింగం వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న హరీశ్‌నాయక్


**Form C-1**
**PUBLICATION**

As per the Judjemnt Dated 25 th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil)no.536/2011 (Public intrest foundation&ors VS Union of India & Anr

Name and Adress of Candidate : **SHANKAR NAIK BANOTH**
**H.No. 5-4-73, Beside LIC Office, Mahabubabad.**
Name of the Political Party : **Bharat Rashtra Samithi**
Name of the Election : **Genral Election to TSLA -2023**
Name of The Constituency : **102 MAHABUBABAD(ST).**

I **BANOTH SHANKAR NAIK**, a Candidate for the above mentioned election declare for public information the fallowing details about my criminal antecedents.

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for Criminal offences | |
|---|---|---|---|---|---|
| | **Name of The Court** | **Case no and Status of Case** | **Sections (S) of Acts Concerned and Brief description of offence(S)** | **Name of Court & Date(S) of order(S)** | **Description of offence(s) Punishment imposed** |
| 1 | IV Additional Judicial First Class Magistrate, Hanumakonda | C.C.No.649 of 2015 on the file of the IV Additional Judicial First Class Magistrate, Hanumakonda, Appearance | Hon'ble Court took cognizance U/s 417 of IPC against me. Allegation of Cheating | NIL | NIL |
| 2 | Judicial First Class Magistrate, Nidamanoor | C.C.No.329 of 2023 on the file of the Judicial First Class Magistrate, Nidamanoor, Appearance | U/s. 171-C, 171-F and 188 of IPC. Allegation of Undue Influence during elections, disobedience to order duly promulgated by public servant | NIL | NIL |

In the case of election to council of state or election to legislative Council MLA's, mention the election concerned in place of Name of constituency.


**SHANKAR NAIK BANOTH.**
Mahabubabad(ST), 102 Candidate.

Sd/-
**B.RAVINDRA GUPTHA**
Advocate, Mahabubabad.


# శంకర్‌నాయక్‌ను గెలిపిస్తాం.. అభివృద్ధిని స్వాగతిద్దాం

- ప్రజాప్రతినిధులు, నాయకులు
- పల్లెల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

నెల్లికుదురు, నవంబర్ 26: 'బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం.. మానుకోట నియోజకవర్గ అభివృద్ధిని స్వాగతిద్దాం' అని జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో శంకర్‌నాయక్ గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. దశాబ్దాలుగా జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ పదేళ్లలో చేసి చూపించారని తెలిపారు. మానుకోట అభివృద్ధి గతంలో ఎట్లున్నది.. ఇప్పుడెట్లుందో గుర్తించి, ఆలోచించి ప్రజలు అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి 80 ఏండ్ల వెనక్కి పోతుందని, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరింత అభివృద్ధికి ఊతమిచ్చివారు అవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ భూక్యా బాలాజీనాయక్, మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, నాయకులు హెచ్ అశ్విన్, పాశం రమేశ్, విజయ్, వెంకటేశ్వరు, రమేశ్, రమణ పాల్గొన్నారు.



మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న శ్రీనివాస్, నాయకులు

## బయ్యారంలో ఇంటింటా ప్రచారం

బయ్యారం నవంబర్ 26: మండలంలోని బాలాజీపేట పంచాయతీ పరిధి పాప్లితండా, తిత్రితండా గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ యూత్ నాయకుడు రేపాకుల వెంకన్న ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



బాలాజీపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు